

# సాయంత్రం

శ్రావణమాసం. ప్రొద్దున్ననగా మొదలయిన సన్నని తుంపర బాగా జల్లుగా మారి ఉండీ ఉడిగీ వీస్తున్న గాలితో చేరి ననపెడుతోంది. వరండా ముందున్న మామిడిచెట్టు—వాన జల్లుతోపాటు ఆకులను రాలుస్తూ చిన్నగా చప్పుడు చేస్తోంది. ఎక్కడో దూరంగా పెళ్ళి మేళాలు. అవడానికి మధ్యాన్నం పన్నెండే అయినా మబ్బుగా వుండటం చేత సాయంత్రంలా వుంది. డిపార్ట్‌మెంట్‌లో ఎక్కడా అలికిడిలేదు. ఉన్న ఒక్క మేడమ్ ఆ చివరి రూమ్‌లో కునికిపాట్లుపడుతోంది. శర్మ భోజనానికి వెళ్ళి చాలా సేపయింది. ఇంకా రాలేదు. అంతా నిశ్శబ్దం. చాలా బోర్‌గా వుందనిపించింది. ప్రకృతినయినా పరికిద్దామని బయటకు నడిచాను. బయట ఎక్కడో సన్నని మూలుగు. ఆ చెమ్మ వాతావరణంలో వరండా చూరులో ముడుచుకు కూర్చుని బిక్కమొగంతో చూస్తున్న పిచుకల జంట, నా రాకకు కొంచెం కదలి రెక్కలు ఒక్కసారి విదిలించి మరింత దగ్గరగా జరిగి కూర్చున్నాయి. టీచర్ చూస్తున్నారని భయంగా ఒదిగి కూర్చునే పిల్లలు గుర్తొచ్చి నాకు నవ్వొచ్చింది. ఇంతలో ఆ నిశ్శబ్ద వాతావరణాన్ని భగ్నం చేస్తూ మళ్ళీ మూలుగు వినపడింది. ఈసారి మూలుగు ఇందాకటికంటె దీనంగా బాధగా వుంది. కుతూహలం ఆగక అటుగా నడిచాను. బాత్‌రూం ప్రక్క జామిచెట్టు క్రింద పడుకుని మూలుగుతోంది ఒక కుక్క. నన్ను చూసి లేవబోయి మళ్ళీ ఓపికలేక కాబోలు పడుకుండిపోయింది. కాని దాని మూలుగు మాత్రం మరింత ఎక్కువయింది, దాన్ని చూస్తూ వుండేనే అర్థం అయిపోయింది–దాని బాధేమిటో. నాకెన్నడూ ఎదురుకాని పరిస్థితి అది. ఒకప్రక్క చలిగాలి, వాన. నేల అంతా బురద, తడి. అలాంటి పరిస్థితిలో తన లాంటి జీవుల్ని మరి కొన్నిటిని ఈ లోకంలోకి తీసుకురావాలని ఆ కుక్క తల్లి పడుతున్న బాధకు నా మనసు గిలగిల్లాడింది. ''నేనేం చేయగలను దానికి సహాయం?'' ఇంతలో ఏదో పారపోయడానికి తలుపు తీసుకుని బయటకు వచ్చిన గెస్ట్‌హవుస్ వాచ్‌మన్ భార్య నా కంటపడింది. వాళ్ళ వరండాలో ఆ కుక్కకో చిన్న చోటు, ఒక వెచ్చని గోనెపట్టా సంపాదించగలిగేను ఆమెను అర్థించి. ఆమె అయిష్టంగానైనా తానూ ఒక తల్లి కావడం చేతనో, నా మాట మీద గౌరవం చేతనో ఆ కుక్కకు ఆశ్రయమిచ్చింది. ఆ అతి చిన్న పనికే నా మనసు కొంచెం గర్వపడసాగింది. ''చాల్లే ఇది కూడా పెద్ద సంఘసేవేనా?'' అని అహాన్ని కసిరి రూమ్‌కు వచ్చేసరికి శర్మ కనిపించేడు ఎదురుగా. ఎవరూ లేకుండా రూమ్‌ను అలా వదలి వెళ్ళినందుకు తిడతాడేమోనని భయం వేసి, సిగ్గుపడుతూనే కుక్క దీనగాథ, నా చిన్న సహాయం వివరించాను.

''అయితే నీ సంఘసేవ కుక్కల దగ్గర నుండి మొదలుపెట్టానన్నమాట'' అన్నాడతడు నవ్వుతూ. తిట్టనందుకు స్థిమిత పడ్డా ఈ ఎగతాళికి ఒళ్ళు మండింది.

''ఎక్కడి నుండో ఒక చోటి నుండి మొదలు పెట్టాలిగా. అందుకని....'' అన్నాను విసురుగా.

''సర్లే. ఇప్పుడు నీతో నాకు గొడవెందుకు? పని పాడవుతుంది.'' అనుకుంటూ వర్క్‌లో నిమగ్నుడయిపోయాడు.

ఈ లోపల నేనయితే గమనించలేదు కాని ప్రకృతి మరింత భీభత్సంగా తయారయింది.

సిమెంట్ రేకుల మీద మామిడిచెట్టు కొమ్మలు గాలికి విసురుగా ఒరుసుకుంటూ పెద్దగా చప్పుడు చేయసాగాయి. ఎక్కడి నుండి వచ్చిందో సుడి గాలిలా వచ్చి వరండాలోని ఆకులన్నిటినీ రూమ్ లోకి చిమ్మేసింది. ఇసుకరేణు వొకటి కంట్లోపడి భగ్గుమంది కన్ను. వాన బాగా ఎక్కువయిపోయి జల్లు లోపలికి కొడుతోంది. కిటికీలు మూద్దామంటే గాలికి పడటం లేదు. శర్మ లేచి తన వర్క్ కట్టిపెట్టేసి ‘‘ ఇక లాభం లేదు. ఇదేదో తుఫాన్ లాగుంది. నువ్వు వెంటనే వెళ్ళిపో. నేనూ పోతున్నా ’’ అంటూ వెళ్ళిపోయాడు. నేను తాళం వేసి బయటపడ్డాను. గొడుగు వున్నా కొంత దూరం పోయాక ఇక నా వల్ల కాదంటూ గొడుగు చేతులెత్తేసింది. ఆ గాలిలో నేను కొట్టుకుపోతా నేమో ననిపించింది. దారిలో పెద్ద పెద్ద చెట్లన్నీ భయంకరంగా వూగిపోతూ ఏ క్షణాన విరిగి పడతాయో అన్నట్లుగా వున్నాయి. తడిసి ముద్దయి పోయిన బట్టలతో ఎలాగో రూమ్ చేరాననిపించాను.

ఇక ఆ తరువాత ఆ రాత్రి ప్రకృతి చేసిన విలయతాండవం తెలియని తెలుగువాడు లేడు. గాలీ నీరూ నిప్పూకలసి నేలను ముంచెత్తాయి. వూరూవాడా ఏకమయింది. పోయినవాళ్ళు పోగా అక్కడా అక్కడా మిగిలిన అభాగ్యుల ఆక్రంద నలు, ఆక్రోశాలు, ఇదే అదనుగా తల యెత్తిన రాజకీయపు టార్చాటాలూ, గలాటాలు వీటి మధ్య గడిచిపోయాయొక పక్షం రోజులు. తుఫాన్ బాధితుల కోసం విరాళాలు, సహాయాల కోసం మా స్కాలర్ల సంఘంతో తిరుగుతూ ఒక రోజు బ్యాగ్ నిండా పోగు చేసిన పాత బట్టలతో ప్రవేశించిన నాకు శర్మ పలకరింపు—‘‘ పరవా లేదు. నీ సంఘసేవ ఇప్పుడు మనుష్యుల్లో పడింది.’’ నాకు వెంటనే ఆనాటి కుక్క జ్ఞాపకం వచ్చింది. అప్రయత్నంగా జామిచెట్టు క్రిందకు చూశాను. నాలుగు చిన్న చిన్న కుక్కపిల్లలు ఆడుకుంటున్నాయి. గుసగుసలాడుతూ ఒకదానితో ఒకటి దెబ్బలాడుతూ పొర్లుతున్నాయి.

‘‘కుక్కపిల్లలు బావున్నాయి కదా!’’ అన్నాను.

‘‘ ఇంకేం. పెంచుకో మంచి జోడీ ’’

‘‘ ఈ శర్మ కెందుకింత ఉత్సాహం నన్ను ఎగతాళి చేయడానికి?’’ అనుకుంటూ మా మణి వచ్చి లైబ్రరీకి వెళ్దాం పదమనే సరికి అక్కడి నుండి వెళ్ళిపోయాను.

రీసెర్చికి సంబంధించిన తిరుగుడూ అదీ పూర్తయ్యేసరికి మరో నాల్గు నెలలు పట్టింది. అన్ని రోజులు తిరిగి తిరిగి వున్నానేమో చాలా అలసటగా వుంది. ఒక్క పది రోజులయినా ఇంటికెళ్ళి విశ్రాంతి తీసుకువద్దామనిపించింది. మాస్టారిని శలవు అడుగుదామనుకుంటూనే వున్నాను. ఇంతలో ఆయనే నన్ను పిలిపించి ‘‘ అర్జంటుగా పది రోజుల్లో పూర్తి చేసి పెట్టాలి ’’ అని పని ఒకటి పురమాయించారు. ‘‘ తప్పేదేముంది ’’ అనుకుంటూ మొదలుపెట్టా. కాని అసలే అలసి వున్న మీదట ఏకాగ్రత కుదరడం లేదు. చికాకుగా వుంది.

‘‘ ఇప్పుడయినా వంట్లో బాగా లేదని వెళ్ళిపోనా?’’ అని అనుకోబోయి పైకి అనేశాను.

‘‘ నువ్వే ముందుగా వెళ్ళి శెలవు అడిగితే ఇచ్చేవాడు కదా. ఆయన పిలిచి పని వప్పగించే దాకా వూరుకున్నావు. ఇప్పుడు నువ్వెళ్ళి శెలవు కావాలంటే ఆయన నువ్వు ఈ పని ఎగకొట్ట డానికే నాటకం ఆడుతున్నావనుకుంటాడు. పని జరగదు సరికదా నీమీద ఉన్న సదభిప్రాయం కూడా పోతుంది’’ అన్నాడు శర్మ మందలింపుగా.

అదీ నిజమేననుకుని సమయానికి సలహా యిచ్చినందుకు శర్మకు కృతజ్ఞతలు చెప్పుకున్నా.

‘‘ సరేలే....నీదంతా కంగారుబ్రాండు. పుణ్య కాలమంతా మీన మేషాలు లెక్కబెట్టి ఆ తరువాత గంతులేస్తావు. ఒకసారి దాటిపోయిన అవకాశం కాని, సమయం కానీ మళ్ళీ రావు ’’ అన్నాడు నాకేసి సాలోచనగా చూస్తూ. ఆ కళ్ళల్లో అదో లాగున మెరుపు. ఒకలాంటి కవ్వింపు.

శర్మ మా ‘లాబ్’లో సీనియర్ మోస్ట్ స్కాలర్. మా డిపార్ట్‌మెంట్‌లో అందరికీ అత నంటే గౌరవం. సబ్జక్ట్‌లో ఎలాంటి క్లిష్ట సమస్య నయినా యిట్టే అర్థం చేసుకుని సాధించగలడని అతనికి మంచి పేరుంది. అతనికి మంచి విమర్శనా శక్తి ఉండటంతో అందరూ తమ వర్క్‌లను ఫైనల్‌గా పంపే ముందు ఒకసారి శర్మకు చూపు తారు. మా మాస్టారు అతని సలహా సంప్రదింపులు లేనిదే దాదాపు ఏ పనీ చేయరని చెప్పవచ్చు. అయితే శర్మ చాలా నిర్మొహమాటస్థుడు. ఎదుటి వాళ్ళపనిలో ఏదయినా పొరపాటు దొర్లిందనిపిస్తే

‘‘ వాఖీరా ’’

దాన్ని వారికే సూటిగా వెల్లడించేస్తాడు. చాటుగా మాట్లాడటం కాక ఏ విమర్శనయినా ఎదురుగానే చెప్పేతత్వం తనది. అందువల్ల అతనంటే కొందరికి భయం కూడా. అలా అని అతను అనవసరంగా యెవరి జోలికీ పోడు. తన పనేదో తాను చూసుకుంటూ ఎవరితోనూ ఎక్కువగా కలివిడిగా వుండకపోవటంచేత, అమ్మాయిల్లో అతనికి ‘గర్విష్టి’ అని పేరొచ్చేసింది. కాని నన్ను చూస్తేమట్టుకు యెక్కడలేని ఉత్సాహం వస్తుందతనికి యేడిపించడానికి. నేను చేసే ప్రతి పనినీ, ఆడే ప్రతి మాటనూ వెక్కిరించి ఆనం దిస్తూ వుంటాడు. ఆదే అర్థం కాదు.

‘‘ నువ్వాక పిచ్చిమొద్దులా కనిపించావు. అందుకని ఆ గర్వాన్ని టెక్కును నీ మీద ఉప యోగిస్తున్నాడు ’’ అంటారు మా వాళ్ళంతా. అది గర్వమూ, టెక్కూ కాదని, అతని చనువులో, ఎగతాళిలో ఇంకేదో ఉందనే అని పిస్తుంది నాకు....కాని అతను నన్నెంత కవ్వింపుగా మాట్లాడినా, అతి చనువెప్పుడూ తీసుకో లేదు. హద్దుమీరి ప్రవర్తించలేదు. పైపెచ్చు ఒక్కోసారి నా ఉనికే గమనించని నిర్లక్ష్యం ప్రదర్శిస్తాడు, పనిలో మునిగిపోతే. అటువంటి సమయంలో నిజంగా అవసరం వచ్చి పలకరించ వలసి వస్తే కొట్టినంత పని చేసేవాడు. దాంతో మూతి కాలిన రామలింగడి పిల్లిలా నాకు అత డంటే భయం. అందుకే ఆ కవ్వింపు, ఎగతాళి అర్థం అయినా ఏమీ అర్థం కానట్లు అయోమయంగా మొహం పెడతాను. ఇప్పుడూ అలాగే చేశాను.

మాస్టారు పని అప్పగించిన పది రోజులలోనూ ఆ కుక్క పిల్లల్లో ఒకటి మా రూమ్‌కు బాగా అలవాటయిపోయింది. మిగతా పిల్లలు అవతలి నుండే చూస్తుండేవి. కాని దీనికి మాత్రం మహా సాహసం. మేం పని చేసుకుంటుంటే బల్లల క్రిందా, కుర్చీల కిందా దూరి అల్లరి చేస్తుంది. రోజూ ప్రొద్దున్నే నేను రాగానే ఎక్కడినుండో పరిగెత్తుకుంటూ వచ్చి నా కాళ్ళకు అడ్డం పడు తుంది. నాకదంటే ముద్దు. అయినా ‘వూరకుక్క పిల్లను ముద్దులాడటం ఏమిట’నుకుంటారోనని మళ్ళీ కసిరేస్తుంటాను. మధ్యాన్నం కారియర్‌లో అన్నం మిగిలినా దానికి పెట్టడానికి నాకు భయం. ఏం పెట్టకుండానే అది అంతలా నావెంట పడు తోంది. ఇక అన్నం కూడా అలవాటు చేస్తే, అది రేపటినుండి నాతో కేంపస్ అంతా తిరిగితే

నేనేం కావాలి? కాకపోయినా ఆ కుక్క ప్రేమ నాకెందుకో అంత యిష్టంగా లేదు. అందుకని తరచు దాన్ని కసిరి బయటకు పంపేస్తున్నాను.

"ఏం పాపం! అలా తరిమేస్తావెందుకు? అంత ఆపేక్షగా అది నీ దగ్గరకు వస్తే" అడిగింది నా కొలీగ్ అరుణ.

"పెంచుకునే బంధాలన్నీ తెంచలేనివే అవుతాయని నా భయం. ఇప్పుడు ఈ కుక్కకి నామీద, కుక్కమీద నాకు అభిమానం పెరిగిందనుకో. అదెటన్నాపోతే నాకు బాధ. అది ఇంకెవరి దగ్గరన్నా మాలిమి అయితే నాకు జెలసీ. దానికేమన్నా అయితే నాకు దుఃఖం. ఈ అవస్థలన్నీ యెందుకు? అసలు బంధాలు అనేవి పెంచుకోకపోతే దుఃఖం అనేది ఉండదు కదా!" అన్నాను.

"పుట్టినవాడు చావక తప్పదని అందరికీ తెలుసు. అంతమాత్రాన, ఎప్పుడో చస్తాం గదా అని యిప్పటినుండీ 'పాడె' అదీ సిద్ధంచేసి పెట్టుకుంటున్నారా? ఎప్పుడో విడిపోవాల్సి వస్తుందనీ, బంధాలకు దూరంగా ఉండాలనుకునే వారు— అయితే సన్యాసులన్నా అవ్వాలి. లేదా బుర్ర తిరుగుడు మనుష్యులన్నా కావాలి. మనిషిగా పుట్టాక చల్లటి చిరునవ్వులూ, వెచ్చటి కన్నీళ్ళూ, మంచు వేసంగులు, మల్లెల సాయంత్రాలూ అన్నీ ఉంటాయి. బంధాలకు దూరంగా బ్రతికినవాడి బ్రతుకుకు అర్థం లేకుండా పోతుంది. అలాంటి బ్రతుకులో దుఃఖం మాటెలా వున్నా సుఖం మాత్రం ఉండదు." ఇది శర్మ వ్యాఖ్యానం నా జవాబుకు.

శర్మ చెప్పినదాంట్లో సత్యం లేకపోలేదని నాకూ తెలుసు. కాని....కాని....బంధాలంటే నాకెందుకో భయం. నేను చూసినంతవరకు ప్రకృతిలో ప్రతి ఆనందం వెనుకా ఒక విషాదం దాగి వుంటూనే వుంది. పూచే ప్రతి గులాబీకి వెనుక ముళ్ళుంటున్నాయి. వాసనలు వెదజల్లే సంపంగి పొదమాటున నాగుపాము, ఆనందంగా యెగిరి గంతులేసే కడలి తరంగాల వెనుక అంతులేని అగాథం, మధుర స్వప్నంవంటి యవ్వనం వెనుక పీడకలవంటి వృధాప్యం, వాటి వాటి అందాలని, ఆనందాలని తనివితీరా పొందనివ్వవు. చక్కటి మల్లెపూల చెండు... మరునాటికది వాడిపోతుంది. ఆ సుకుమారం, సౌరభం మాసిపోతాయి. జీవితంలో, అసలు సృష్టిలోనే వున్న ఈ అశాశ్వతత్వం నాకు బ్రతుకులో అందాల యెడల విరక్తినీ, భయాన్నీ కలుగజేసింది. ఒక వ్యక్తిపట్ల కాని, వస్తువుపట్ల కాని మనం పెంచుకునే అనుబంధమే ఆ వ్యక్తి ద్వారా మనం పొందబోయే దుఃఖాన్ని నిర్ణయిస్తుందని నా అభిప్రాయం. ఒక వ్యక్తిని మనం ప్రేమించినప్పుడు అతని కాలికి ముల్లు గుచ్చుకున్నా మనకు అమితమైన బాధ కలుగుతుంది. అదే దారినపోయే దానయ్య ఎవడో యాక్సిడెంటుకు బలయిపోయాడంటే "అయ్యో పాపం!" అని ఒకసారి అనుకుని వూరుకుంటాం. అందుచేత అసలు ఆ మమతే లేకపోతే....అంతా నిశ్చింతే.

నేను ఈ 'మమతా రాహిత్య' సిద్ధాంతానికి రావడానికి మా యింట్లో నేనెరిగిన, చూస్తున్న వ్యక్తుల అనుభవాలు కూడా కొంత కారణమయ్యాయి. మా యింటి ఆడపిల్లల్లో నేను రెండవదాన్ని. నాకు, మా అక్కకు వయస్సులో తేడా చాలా వున్నా, మనసుల్లో సాన్నిహిత్యం మట్టుకు చాలా యెక్కువ. తనలో కలిగే ప్రతి స్పందన, ప్రతి అనుభూతి, ప్రతి ఆలోచన నాకు చెప్పుకోనిదే వూరుకునేది కాదు మా అక్క. నా వయసు ఓణీలలోకి జొరబడుతున్న సమయంలో అక్కకు పెళ్ళయి బావతో వెళ్ళిపోయింది. మనిషి దూరమయినా తన మనసునంతా ఉత్తరాలలో నింపి వ్రాసేది అక్క. ఆ ఉత్తరాల నిండా బావ వూసే. తనను పువ్వుల్లో పెట్టి చూసుకునేవాడట బావ. సరదాలు.... షికారులు, చిట్టి పొట్టి తగాదాలు....ఓహ్....వారి జీవితమొక పువ్వుల పడవలా గడిచిపోతోందని చెప్పేవి అక్క ఉత్తరాలు. ఆ తరువాత వాళ్ళకు పిల్లలు పుట్టడం మొదలు పెట్టాక అలాంటి ఉత్తరాలు రావడం మానేశాయి అక్క నుండి. ఏదో మొక్కుబడికి వ్రాసినట్లుగా వ్రాసేది. వారి దాంపత్యానురాగాన్ని, ఆనందాన్ని ఒక అందమైన కథగా విని ఆనందించే నాకు బాధగా అనిపించింది. ఒకసారి అక్క మా యింటికి వచ్చినప్పుడు అడిగాను సంగతేమిటని. అక్క మొహం వివర్ణమయింది. అన్నాళ్ళుగా దాచుకున్న ఆవేదన కట్టతెంచుకోవడంతో తన బాధనంతా నా ముందు వెళ్ళబోసుకుంది. మొదట్లో తమ సంసారం స్వర్గతుల్యం. అక్క అంటే బావకు ఎంతో ప్రేమ. అలాగే అక్క కూడా బావతోడిదే లోకంగా భావించింది. కాని పిల్లలు పుట్టడంతో వారి సంసారంలో సుఖం క్రమక్రమంగా యిగిరిపోవడం మొదలుపెట్టింది. ఒకరి అభిప్రాయాలు మరొకరికి సరిపడటం మానేశాయి. పిల్లల అనారోగ్యాలు, చికాకులు. వారి పెంపకంలో తగాదాలు. కాగా మధ్యలో పెద్దవాళ్ళ జోక్యాలు ఇలా ప్రవేశించిన అభిప్రాయభేదాలు అన్ని విషయాలలోనూ పాకి చివరకు అక్క బావ ఒకరికొకరు బద్ధశత్రువుల్లా మారిపోయారు. "ఆ రోజుల్లో నేనంటే అంత యిష్టపడిన బావకు ఈ రోజు నన్ను చూస్తేనే యెక్కడలేని చిరాకు, కోపం. ఈ బాధ నన్ను రంపపుకోత కోస్తూంది. అసలు నేను కూడా ఆయనను అంతగా ప్రేమించి ఉండకపోతే ఈనాడు నాకింత వేదన వుండక పోనేమో. అందరిలా నేనూ జీవితమింతేనని సరిపెట్టుకునేదాన్నేమో" అంటూ వాపోయింది కన్నీళ్ళునిండిన కళ్ళతో.

నాన్నగారి మట్టుకు నాన్నగారి జీవితంలోనూ అటువంటి అనుభవమే. మా బామ్మగారు చిన్నతనంలోనే పోతే తాతగారు మళ్ళీ పెళ్ళి చేసుకున్నారు. ఆవిడకు ఒక ఆడపిల్ల కలిగింది. ఆ చెల్లి అంటే నాన్నగారికి అమిత ఇష్టం. ఆవిడ యేది కావాలంటే అది నిముషాలమీద తెచ్చిచ్చేవారుట. ఆవిడ ఆడింది ఆట, పాడింది పాట. ఆవిడకు కొంచెం కాలునొచ్చినా ఆయన ప్రాణం విలవిలలాడిపోయేది. ఆ సవతి అన్నాచెల్లెళ్ళ అనురాగాన్ని గురించి అందరూ అబ్బురంగా చెప్పుకునేవారుట. అయితే ఆవిడ హఠాత్తుగా ఏదో జబ్బు చేసి చనిపోయింది. ఇక ఈయన బాధ వర్ణనాతీతం. ఆ దెబ్బనుండి కోలుకోవడానికి చాలారోజులే పట్టిందాయనకు. ఇప్పటికీ ఆవిడ గుర్తువస్తే అదోలా అయిపోతారాయన. "మరీ యింత 'యిదే'మిటి నాన్నా!" అంటే "బాధ అనేది ఆ మనిషిపై మనం పెంచుకున్న మమత మీద ఆధారపడి ఉంటుందమ్మా" అంటారాయన.

ఇవన్నీ చూసేసరికి నాకు 'బంధాలంటే బంధనాలే' అన్న అభిప్రాయం ఏర్పడిపోయింది. అనురాగాలకూ, బంధాలకూ, వాటివల్ల ఆవేదనలకూ ఆందోళనలకూ దూరంగా ఉండటం మేలనిపించింది. అందుకే నేను ఎవరినీ కావాలని కోరి పెళ్ళాడదలచుకోలేదు. పెద్దలు నిశ్చయించిన వాళ్ళతో జీవితం పంచుకోగలిగినన్నాళ్ళు పంచుకోవడం, ప్రాప్తమున్నంతవరకు అనుభవించి నిర్లిప్తంగా నిష్క్రమించడం చేయదలచాను. శర్మపట్ల నాలో యిష్టత పెరుగుతున్న విషయం నాకు తెలుసు. దాన్ని పెంచి పెద్ద చేయడం నాకిష్టంలేదు. అందుకే అతనిపట్ల నిర్లక్ష్యవైఖరితో

[లోకజ్ఞానం : సమాధానాలు]

1. టిబెట్ – నేపాల్ సరిహద్దులలో తూర్పు హిమాలయ పర్వతశ్రేణిలో వున్న ఈ ఎత్తైన శిఖరాన్ని కనుగొన్న వ్యక్తి సర్ జార్జ్ ఎవరెస్ట్. 1856 లో ఆయన 'సర్వేయర్ జనరల్ ఆఫ్ ఇండియా' పదవిలో వుండగా కనుగొనబడటం వల్ల 'ఎవరెస్ట్ శిఖరం' అని ఆ శిఖరానికి నామకిరణం చేయడం జరిగింది. ఈ శిఖరం ఎత్తు 29,002 అడుగులు. 1920 - 21 ప్రాంతంలో బ్రిటన్‌కి చెందిన కల్నల్ సి. కె. హోవార్డ్ ఈ శిఖరాన్ని అధిరోహించడానికి ప్రయత్నించి విఫలుడయ్యాడు. ఆ ప్రథమ ప్రయత్నం తరువాత ఎందరో ప్రయత్నించారు. కాని ఫలితాన్ని సాధించినది మాత్రం 1953 సంవత్సరంలో కల్నల్ హంట్ నాయకత్వం కింద వెళ్ళిన బృందం. ఈ బృందంలోని ఎడ్మండ్ హిల్లరి, టెన్సింగ్ నార్కే మే 29 ఉదయం పదకొండున్నరకి ఎవరెస్ట్ శిఖరాగ్రం చేరుకున్నాడు.

2. ఆర్థర్ వైనె. ఇంగ్లండు దేశస్థుడు. ఇంగ్లండులోని లివర్‌పూల్‌కి చెందిన వైనె కూర్చిన మొట్టమొదట గళ్ళనుడికట్టు 'న్యూయార్క్ వరల్డ్' అనే పత్రికలో డిసెంబర్ 21, 1913 న ప్రచురితమయింది.

3. దారా షుకో. ఆగస్ట్ 30, 1659 న ఔరంగజేబు సింహాసనాన్ని చేజిక్కించుకునేందుకు అన్నగారైన దారాని హతమార్చాడు.

4. నాగస్వరం వినిపించకపోయినా ఆ వాద్యం వాయిస్తున్నప్పుడు నాగు పాము తన దృష్టి వాద్యం మీదనే కేంద్రీకరించి వుంచుతుంది. ఆ వాద్యం కదలికలనుబట్టి నాగు పాము కూడా లయబద్ధంగా కదులుతుంది.

5. 21. తూర్పు గోదావరికి కాకినాడ, ప్రకాశం జిల్లాకి ఒంగోలు, కృష్ణా జిల్లాకి మచిలీపట్నం, మెదక్ కి మెదక్ పట్టణం ముఖ్య కేంద్రాలు.

6. జూలై 1, 1954 న హైద్రాబాద్ ప్రధాన కార్యాలయంగా పోస్ట్‌మాస్టర్ జనరల్ ఆధ్వర్యంలో తంతి తపాలా సర్కిల్ ఏర్పడింది.

7. కాబూల్. ఆఫ్ఘనిస్తాన్‌లో ఈ సంవత్సరం ఏప్రిల్ 27 న జరిగిన 'సైనిక తిరుగుబాటు'తో నూర్ మహమ్మద్ తరక్కి దావూద్ ప్రభుత్వాన్ని కూలద్రోసి అధికారంలోకి వచ్చాడు.

8. బైబిల్ అంటే 'పుస్తకం' అని అర్థం. గ్రీకు పదం బిబ్లియన్ నుండి గ్రహించబడింది. అసలు బిబ్లియన్, 'బిబ్లిస్' అనే పదం నుండి వచ్చింది. బిబ్లిస్ అంటే 'పేపైరస్' లేక 'పేపర్'–అంటే కాగితం అని అర్థం.

9. బహియా ఫెలిక్స్. చిలీ దేశంలో వుంది. 1916 లో 348 రోజులపాటు ధారాపాతంగా వర్షం కురిసిందట! ఈ పట్టణంలో సాధారణంగా సంవత్సరంలో 325 రోజులపాటు వర్షం కురుస్తూనే వుంటుంది.

10. 'ఆస్ట్రోడోమ్'. అమెరికాలోని హూస్టన్ నగరంలోని హారిస్ కౌంటీస్పోర్ట్స్ స్టేడియంలో వుంది. గోల్‌గుంబజ్ చుట్టు కొలత 144 అడుగులు. అయితే – ఈ 'ఆస్ట్రోడోమ్' బాహ్యపు చుట్టుకొలత 710 అడుగులు లోపలి చుట్టుకొలత 642 అడుగులు.

వుండడానికి నిశ్చయించుకున్నాను. నా మనసు అతని గూర్చి ఆలోచించకుండా ఉండేందుకు శాయశక్తులా ప్రయత్నించాను. నా రిసెర్చి వర్క్‌ను మరింత తీవ్రం చేశాను. రాత్రింబవళ్ళు అదే ధ్యాస. అదో తపోనిష్ఠ లాంటి దశ. నాకు మరి యే ఆలోచనకూ టైమ్ లేదు.

ఈ మధ్యలో శర్మకు నార్త్‌లో మంచి ఉద్యోగం వచ్చింది. ఇంక నా 'మమతారాహిత్యం' ఉద్యమం ఇంకా విజయవంతంగా సాగుతుందనుకున్నా.

శర్మ వెళ్తాడనగా మా వాళ్ళంతా పార్టీ యిచ్చారు. ఆ రోజు రాత్రి పార్టీ అయ్యాక నన్ను దిగబెట్టే మిషమీద నాతోనే వచ్చాడతను. దారిలో చాలా సేపటి వరకూ మౌనమే రాజ్యమేలింది.

''ఏదైనా మాట్లాడు'' అన్నాడు శర్మ ఆ నిశ్శబ్దాన్ని భరించలేని వాడిలా.

''ఏం మాట్లాడను?'' అన్నా తలవంచుకుని. నా గొంతు నాకే వెలితిగా వినిపించింది.

''నిజంగానే నాతో నువ్వేమీ మాట్లాడదలచుకోలేదా?'' ఆ మసక వెలుతురులో శర్మ కళ్ళల్లో ఆరాటం, ఆత్రుత స్పష్టంగా కనిపించాయి.

''ఇన్నాళ్ళు ఇక్కడ బాగా అలవాటయి, వదలి వెళ్ళాలంటే నా కదోలా వుంది'' అన్నాడు బేలగా.

''ఇప్పుడలానే అంటారు. కొంత కాలం పోయాక అంతా మర్చిపోతారు. కొత్త పాతయిపోతుంది. పాత గతంలోకి పారిపోతుంది'' అన్నాను.

''కాని కొన్ని గతాలంత త్వరగా పారిపోవు. అలా పోనీయడం నా కిష్టం లేదు.''

''ఏం? కాలాన్ని ఆపేస్తారా?'' అన్నాను నవ్వుతూ.


''నాకు తోడుగా నువ్వొస్తానంటే నాకంత శక్తి నిజంగా వస్తుంది. రాగలవా మరి?'' నేను యెదురు చూడలేదు యింత సూటి ప్రశ్న.

''నాకు కొంచెం టైం కావాలి'' అన్నాను. అతని సమక్షంలో 'లేదు' 'కాదు' అని చెప్పగలిగే శక్తి లేదు నాకు.

''సరే. ఆలోచించి చెప్పు. రేపు వస్తాను'' అని వెళ్ళబోయి వెనక్కి తిరిగి ఒకసారి ఆగి ''నిరాశపరచవు కదూ!'' అన్నాడు మృదువుగా.

ఆ చీకటిలో అతను వెళ్ళిన దిక్కునే చూస్తూ ఉండిపోయాను చాలా సేపు. అదంతా ఏదో కలలా వుంది. అలా మత్తుగానే లోపలికి నడచిపోయాను – మిత్రుల పలకరింపులతో ఈ లోకంలో పడిన నేను.

అతడు నన్ను పెళ్ళాడతానంటున్నాడు నేను అంగీకరిస్తే. కాని నాకు అతన్నే చేసుకోవాలన్న 'యిది' ఏమీ లేదు. అందువల్ల నా 'మమతారాహిత్య' సిద్ధాంతానికి భంగం రాదు. పైగా శర్మ లాంటి వ్యక్తిని పెళ్ళాడటానికి ఏ ఆడపిల్లకయినా ఎట్టి అభ్యంతరమూ వుండదు. చక్కని తెలివితేటలు, దానికి తగ్గ రూపమూ, గుణమూ, అన్నిటికంటె ఒక విశిష్టమైన వ్యక్తిత్వం.... అతని తోడి బ్రతుకెవరికయినా గోదారిలో రాదారిబోటులా చల్లగా సాగిపోతుంది. కాని.... అతను నాలో ఏం చూసి అంత యిష్టపడుతున్నట్లు? నేనేమంత ఉన్నతురాలిని! అందగత్తెననా? అద్దం అబద్ధం చెప్పదు. దబ్బా! అంతంతమాత్రం. ఇంక నా తెలివితేటలు నాకంటె తనకే ఎక్కువ తెలుసు. ఈ ఆకర్షణ ఇప్పుడు




## లేమిలో కలిమి

(నవల)

[రచన : కోమలాదేవి; వెల : రు. 3-50; పేజీలు: **150**; ప్రచురణ : ఎమ్.శేషాచలమ్ అండ్ కో మద్రాసు-1]

యువతరం నిరుద్యోగ సమస్యతో విసిగి పోతున్న ఈ సమయంలో ఇటువంటి ఉపయోగ కరమైన నవల రావటం హర్షించదగ్గ విషయమే గాని....నవల పూర్తిచేసాక ఆ ఆనందం అట్టే సేపు నిలవదు. కారణం....రచనా విధానం సరిగ్గా లేకపోవటమే!

వ్యాపారంలో దివాలా తీసిన ప్రసాదరావుని, అతనివల్ల సహాయం పొందిన వారెవరూ ఆదుకోరు. ఆ పరిస్థితిలో కాలేజీ చదువు ముగించిన వారి కుమార్తె అరుణ. ఆమె పెదనాన్న కూతురు ఆనంద....స్వయం ఉపాధిపథకం ఆలోచించి, ఆత్మవిశ్వాసంతో, పట్టుదలతో గుడ్డలు మెండ్ చెయ్యటం వంటి చిన్నపనులతో ఆరంభించి, క్రమక్రమంగా ఒక చిన్న వ్యాపారం, ఒక కుటీర పరిశ్రమను పెంపొందించుకొని, మరి కొందరికి కూడా పని కల్పించే స్థాయికి ఎదిగి, పలువురుకి మార్గదర్శకులవుతారు.

ఆదర్శనంతమైన ఈ నవల అక్కడక్కడ విసుగు కల్గించటమే గాక, తికమకగా కూడా అన్పిస్తుంది. కథనంలో స్పష్టత కన్పించదు సరికదా, ఏ పాత్ర, ఏ డైలాగు మాట్లాడుతున్నదో అర్థం కావాలంటే కొన్ని పేజీలను మరోసారి చదవాలి.

కొత్తదైన ఇతివృత్తాన్ని ఎన్నుకున్న రచయిత్రి శైలి, శిల్పం విషయంలో తగినంత శ్రద్ధ తీసుకోలేదనిపిస్తుంది.

## దివ్వెలు

(గేయాలు)

[రచన : జ్యోతిర్మయి; వెల : రు. **2-50**; పేజీలు : 40; ప్రతులకు : ఆంధ్రప్రదేశ్ బుక్ డిస్ట్రిబ్యూటర్స్; సికింద్రాబాద్;—దేశీబుక్ హౌస్, హైదరాబాద్.]

చాలామంది రచయిత్రుల్లా, మామూలు నవలల జోలికి పోకుండా, బాల సాహిత్యాన్ని చేపట్టిన జ్యోతిర్మయిగార్ని ముందుగా అభినందించాలి.

ఇందులో పాతిక దివ్వెల్ని 'రవ్వలాంటి భావి పౌరుల' కోసమే వెలిగించినా....అందులో కొన్ని పఠితల్ని కూడా అహ్లాదపరుస్తాయి.

ఈ గేయాలన్నీ పాడుకోవటానికి వీలుగా వున్నాయా, లేదా. పాడితే లయబద్ధంగా వుంటుందా, లేదా అని ఆలోచిస్తే....కొన్ని గేయాలు మాత్రమే అందుకు ఉదాహరణగా నిలుస్తాయి.

"ఊయల" గీతంలో "చిట్టి తమ్ముడికి నిదురపోయే చిన్ని గొలుసుల ఊయలున్నది.... అట్లతద్దికి అక్క కట్టిన అందమైన ఊయలున్నది" అంటూ అచ్చ తెలుగులోని అందాల్ని చూపిస్తూ బాలల్ని ఊపే రచయిత్రి 'పాపాయి' గురించి చెబ్తూ....పాపాయి నడకలో చిగురాకు చిన్నెలు, హృదయాన్ని వెలిగించు మధురమౌ దివ్వెలు అంటూ పసిపాప గురించి అతి సున్నితంగా తెలియబరిచారు.

చల్లటివేళ, చక్కగా పాడుకోగల్గిన ఈ సాహిత్యము ప్రతి తల్లి తమ పిల్లలకు నేర్ప గల్గితే....రచయిత్రి కృషి ఫలించినట్లే.

దూరంగా ఉన్నందువల్ల కలిగినదేనేమో! రేపు పెళ్ళయ్యాక ఈ ఆకర్షణ పోతే....అప్పుడు మేము కూడా సగటు ఆలుమగల లాగే కీచులాడుకుంటూ ద్వేషించుకుంటూ బ్రతకాలంటే.... అబ్బ....అవూహే భయంకరంగా ఉందినాకు. ఇప్పుడు నేను ఎంతో ఉన్నతుడిగా ఊహించుకుంటున్న శర్మను అసహ్యించుకునే పరిస్థితే కలిగితే, ద్వేషించే పరిస్థితే వస్తే....అది నేను సహించలేను. అందుకే ఆ పరిస్థితి రానియ్యదలచుకోలేదు.

ఆ మరునాడు సాయంత్రం దాకా అటూ యిటూ తిరిగి శర్మకు కనపడకుండా కాలక్షేపం చేసి అతని ట్రయిన్ కదిలేక రూమ్‌కు చేరి స్థిమితపడ్డాను. నేను అతన్ని తప్పించుకున్నా అతడు నన్ను వదలలేదు. తన ప్రశ్నకు జవాబు కావాలంటూ రెండుసార్లు ఉత్తరాలు వ్రాశాడు. వాటిని అక్కడికక్కడే చించి వేశాను. ఏ క్షణంలో నేను లొంగిపోతానో అని నా భయం. నాకో కొత్త ఆలోచన వచ్చింది. "అసలు పెళ్ళి మానేస్తేనో? ముందర లేకపోయినా, తరువాత బంధమేర్పడవచ్చుకదా!" నా మనస్సెటు పోతోందో నాకే తెలియడం లేదు. మావాళ్ళు నాకెన్ని సంబంధాలు తెచ్చినా అన్నీ తిరగకొట్టేశాను. దాంతో వాళ్ళకు విసుగొచ్చి మానుకున్నారు. నాకు మా డిపార్టుమెంట్‌లోనే ఉద్యోగం వచ్చింది. ఇదివరకు మేమంతా ఉండే రూమే నాకు ప్రత్యేకంగా యిచ్చారు. కుక్కపిల్ల యిప్పుడు నా రూమ్‌లోకి రావడం లేదు. బయటనుండే చూస్తుంటుంది. ఇదివరకటి వాచ్‌మన్ కుటుంబం అక్కడి నుండి వెళ్ళిపోవడంతో ఆ కుక్కపిల్లకు తిండిపోయి అంతకుముందు బొద్దుగా వుండేది కాస్తా డొక్కలా అయిపోయింది. డొక్కలెగరేసుకుంటూ నీరసంగా తిరిగే దాన్ని చూస్తే మనస్సు కలుక్కుమంటుందొకోసారి. కాని, జాలిపడి దానికేమయినా పెట్టబోతే అది దగ్గరకు రావడం లేదు. నన్ను చూసి భయంతో దూరంగా పారిపోతోంది.

ఒక రోజు పోస్ట్‌లో శుభలేఖ. అది శర్మ పెళ్ళి శుభలేఖ. నిజమే ఎన్నాళ్ళని అతనలా ఉండగలడు ఒంటరిగా? అతను పెళ్ళి చేసుకోవడం అసహజమేమీ కాదు. కాని...ఆ శుభలేఖ పట్టుకొన్న నా చేతిలో సన్నగా వణుకు. అంతకు ముందే కాఫీత్రాగి వేసుకున్న వక్కపొడి దెక్క పట్టింది. గుండెల్లో నొప్పి. కొండంత కలవరంగా వుంది మనస్సులో. శర్మ పేరు ప్రక్కన ఉన్న అమ్మాయి పేరు నన్ను వెక్కిరిస్తున్నట్లుగా వుంది. ఆనాటి తుఫాన్ సముద్రపుహోరు మళ్ళీ నా గుండెల్లో నాకు వినపడుతోంది. ఇంతకీ ఇంత అలజడి నాకెందుకు? బాధయెందుకు? కలవరం యెందుకు?

"అతన్ని నువ్వెంతగా ప్రేమించావో నీకే తెలియక, మూర్ఖమైన సిద్ధాంతాలతో దూరం చేసుకొని, నిన్ను నీవే వంచించుకొని, నీకు నీవే ద్రోహం చేసుకున్నావు. నీ జీవితానికి నువ్వే గోరీ కట్టుకున్నావే పిచ్చిదానా!" అంటూ నా ప్రమేయం లేకుండానే కారిపోతున్న కన్నీరు నా చెంపలపై జవాబు వ్రాసింది. □